# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 10-05-2025 పేజీలు : 7


నల్లగొండ : భూభారతి చట్టం జూన్ 2 నుంచి అమలులోనికి రానుండగా, అదే రోజు నుంచే భూ సంస్కరణల అమలుకు రెవెన్యూశాఖ రంగం సిద్ధం చేసింది. ప్రధానంగా ప్రతి రెవెన్యూగ్రామానికి ఒక గ్రామపాలనాధికారితో పాటు, మరో లైసెన్స్‌డ్ సర్వేయర్‌ను నియమించనుంది. సుమారు పదేళ్లుగా భూ పట్టా ల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభు త్వం పరిష్కరించనుంది. అంతేకాక సాదాబైనామా లు, ఇతర భూవివాదాలను పరిష్కరించనుంది.

భూ వివాదాల పరిష్కారానికి ప్రతీ రెవెన్యూ గ్రా మాన్ని తహసీల్దార్ నేతృత్వంలోని బృందం సందర్శించనుందని, దీనిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాల ని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ నెల 8న నల్లగొండ జిల్లా పర్యటనలో స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సుమారు 9,26,000 సాదాబైనామాల దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని,అర్హులైనవారికి పట్టాలు సైతం ఇస్తామని మం త్రి ప్రకటించడంతో సాదాబైనామాల దరఖాస్తుదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. భూమిమోఖాపై ఉన్న ప్రతీ రైతుకు,న్యాయబద్ధంగా ఉంటే పట్టా ఇస్తామని తేల్చిచెబుతుండటంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

పాలనాధికారి, లైసెన్స్‌డ్ సర్వేయర్

గత ప్రభుత్వం ధరణిని అమలులోకి తేవడంతోపాటు, వీఆర్వో వ్యవస్థను పూర్తిగా తొలగించింది.

వివరాలు 7లో...




# గ్రామాధికారులు వస్తున్నారు

- ప్రతీ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి, సర్వేయర్
- భూవివాదాల పరిష్కారమే లక్ష్యంగా 'భూభారతి'
- జూన్ 2నుంచి కొత్తచట్టం అమలు
- ప్రతీ గ్రామంలో సదస్సులు నిర్వహించి సమస్యల పరిష్కారం
- సాదాబైనామాలు పరిష్కరించే దిశగా..
- సమగ్ర భూసర్వే చేయాలనే డిమాండ్లు

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- త్వరలో అక్రెడిటేషన్లు,ప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు
- బృందానికి మంత్రి పొంగులేటి హామీ.



హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 09, ప్రజా జ్యోతిః

జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే. విరాహత్ అలీ, కే. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్ రెడ్డితో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో సమావేశమై జర్నలిస్టుల వివిధ సమస్యలపై చర్చించింది.

మిగతా 6లో...

### జాతీయ రహదారి నిర్మాణానికి భూసేకరణ

## ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

- రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి
- దాసరి హరిచందన కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం

7 లో..



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చెన్నారావుపేట మే9( ప్రజా జ్యోతి):**చెన్నరావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



ఆదేశానుసారం మొత్తం 107000/- రూపాయాల విలువ చేసే 3 చెక్కులు నేరుగ లబ్ధిదారులకు చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమీనాబాద్ మాజీ సర్పంచ్ సిద్దన రమేష్ పంపిణీ చేయడం జరిగింది.లబ్ధిదారుల వివరాలు, పెండ్లి దేవేంద్ర 38000 ,అమడగాని కుమారస్వామి 25000 , శీలం శంకర్ 44000వివిధ అనారోగ్య కారణాలతో హాస్పిటల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న సందర్భంలో వాటిని ముఖ్యమంత్రి సహాయనిధి ఆఫీసు వారు పెద్ద మనసుతో అనారోగ్యం గా ఉన్న కుటుంబాలను ఆదుకోవాలి అనే ఉద్దేశం తో చెక్కులను మంజూరు చేసి పంపగా వాటిని ఈరోజు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కడుదూరి సంపత్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి హరీష్ ఉప సర్పంచ్ ఊరుగొండ లింగస్వామి అమీనాబాద్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రవి బాపూజీ పురుషుల సంఘం అధ్యక్షులు మురహరి రవి దామోదర్ రెడ్డి చిరంజీవి రాములు కుమారస్వామి అనిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ ఇళ్ళు కేటాఇస్తాం

**కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్.**

**చెన్నారావుపేట మే9( ప్రజా జ్యోతి):** అర్హులైన ప్రతి పేదవాడికి



ఇందిరమ్మ ఇళ్ళు కేటాయిస్తామని మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్ అన్నారు.మండల కేంద్రం ఈర్యా తండా కి చెందిన గుగులోత్ రమాదేవిరాజ్కోటి కి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లకు ఈరోజు భూమి పూజ చేసి ముగ్గు పోశారు..ఈ సందర్భంగా నన్నెబోయిన రమేష్ యాదవ్ అర్హులైన ప్రతీ పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు గుగులోత్ నాని చేవ్వ వెంకన్న మెంతుల రమేష్ కంది నారాయణ రెడ్డి మారెల్లి కుమారస్వామి గుగులోత్ రాంధన్ రాజు కిషన్ గణేష్ నరేష్ రాజు మమత యాకమ్మ తా సలేంద్ర చారి పైడి రాజు వజ్జంతి రమేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిన్నా లచ్చయ్య త్వరగా కోలుకోవాలి

**- ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు**

**కాలం శ్రీనివాసరెడ్డి**

**మరిపెడ,మే09(ప్రజాజ్యోతి):**గత నెల తొమ్మిదో తేదీన రోడ్డు ప్రమాదంలో



గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న రిపోర్టర్ జిన్న లచ్చయ్య త్వరగా కోలుకోవాలని ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్ అసోసియేషన్ తొర్రూరు డివిజన్ అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి, మరిపెడ మండల కోశాధికారి జె సురేందర్ ఆకాంక్షించారు.శుక్రవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో లచ్చయ్యను ఇంటి వద్ద వారు పరామర్శించారు.విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని జాగ్రత్తగా ఉండాలని సూచించారు.రోజువారిగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు చూస్తే భయమేస్తుందన్నారు.మైనర్లకు వాహనాలు ఇచ్చి రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా వాహనదారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

# పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధిని సమూలంగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం

**రైతులు సకాలంలో గాలికుంటు వ్యాధి వ్యాక్సిన్ ను పశువులకు వేయించి వ్యాధి సమూల నిర్మూలన కోసం కృషి చేయాలి**

**ప్రతి ఆరు మాసములకు ఒకసారి గాలికుంటు వ్యాధి వ్యాక్సిన్ వేయించాలి**

**బయోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విజయ ప్రవీణ్**



**రాయపర్తి, మే 9 ,ప్రజా జ్యోతిః**
పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్ ను రైతులు సకాలంలో వేయించి వ్యాధి నివారణ కోసం కృషి చేయాలని బయోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విజయ ప్రవీణ్ కోరారు. శుక్రవారం రాయపర్తిమండల కేంద్రంలో జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక ఆధ్వర్యంలో ఉచితగాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమంలో భాగంగా స్థానిక పశు వైద్య శాలలో ఏర్పాటుచేసిన గాలి కుంటు వ్యాది వ్యాక్సినేషన్ శిబిరాన్ని పర్యవేక్షణ అధికారిని వెటర్నరీ బయోలాజికల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విజయ ప్రవీణ్, వరంగల్ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం బాలకృష్ణ , డాక్టర్ నాగమణి ఏడి గాలికుంటు వ్యాధి వ్యాక్సినేషన్ లో భాగంగా వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగాఎఫ్ .ఎం. డి ముఫ్త్ యోజన పథకంలో భాగంగా 2030 వరకు గాలికుంటు వ్యాధిని సమూలంగా నివారించడానికి ప్రతి ఆరు మాసములకు ఒకసారి ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుంది అని కావున మండల ప్రజలందరూ దీనిని సకాలంలో ఉపయోగంచుకోగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిని డాక్టర్ వి శృతి మరియు పశు వైద్య సిబ్బంది మక్బుల్, వెంకటయ్య, సుమన్ జిత్ర , గణేష్, కపిల్ పాల్గొనడం జరిగింది.

# కార్మికుల శ్రమను దోచుకుంటున్న పాలకులు

**- మే 20న దేశభక్త సమ్మెను విజయవంతం చేయాలి**


**- బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య**



**మరిపెడ,మే09(ప్రజాజ్యోతి):**
పని గంటలు తగ్గించాలని ప్రపంచ కార్మికులు పోరాటాలు చేస్తుంటే పని గంటలను పెంచే విధంగా కార్మిక చట్టాలను రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారని కార్మికుల సత్తా ఏమిటో చూపెట్టాలంటే మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు భాగస్వామ్యం కావాలని,మే 20న జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం,సామాజిక శక్తులు సమైక్యంగా పాల్గొనాలని విజయవంతం చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు.మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో బిల్డింగ్ కార్మికులతో ఆయన మాట్లాడారు. కార్మికుల శ్రమను ప్రభుత్వాలు దోచుకుంటున్న తీరు కార్మికులకు ఉప్పలయ్య వివరించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులను కూడా రక్షణ కరువైందన్నారు.11 ఏళ్ల మనువాద బిజెపి విధానాలు అట్టడుగు పేదల జీవితాలను మరింతగా దుర్భరం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దేశంలో 200 మందికోటీశ్వరులు ఆస్తులు దేశంలో 40 శాతం మంది ప్రజల ఆస్థితో సమానమైందన్నారు.మరో వైపున 40కోట్ల మంది మన భారతీయులు దారిద్ర్యరేఖకు దిగువన వున్నారని స్పష్టం చేశారు.బిజెపి విధానాలు కార్పొరేట్ దిగ్గజాలకు వరాలు కురిపిస్తూ కష్టజీవులపై భారాలు వేస్తుందన్నారు. స్వాతంత్రం కంటే ముందు నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను బీజేపీ సర్కార్ రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందన్నారు.రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్19 ప్రకారం సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె చేసే హక్కు,కనీస వేతనం పొందే హక్కులనుండి కార్మికులను దూరం చేస్తుందన్నారని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.తన మతోన్మాద కార్పొరేట్ విధానాలతోరాజ్యాంగవిరుద్ధంగాకార్మికహక్కులనుకాలరాస్తుందన్నారు.కార్మికులశ్రమనుదోచికార్పొరేట్దిగ్గజాలకుదాచిపెడుతుందన్నారు. అంబానీ-ఆదాని లాంటి అపర కుబేరుల ప్రయోజనాలే దేశ ప్రయోజనాలుగా చూస్తుందన్నారు నూటికి 80శాతం మంది దళితులు గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో జాబు కార్డులు కలిగి ఉండి ఉపాధి కోసం రోజువారి పనికి వెళ్తున్నారని,దళితులకు ఆ ఉపాధికూడా లేకుండా చేయటానికి కేంద్ర బిజెపి సర్కార్ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు.80 కోట్ల మంది ప్రజలకు ఉపాధి నిచ్చే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ లో కేవలం 86వేలకోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిందన్నారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి సర్కార్ 11 ఏళ్ల కాలంలో 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా, ఉన్న ఉద్యోగాలను తొలగించిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ద్వారా సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందన్నారు 15% ఉన్న ప్రైవేటు రంగం నేడు 85 శాతానికి పెరిగితే 85% ఉన్న ప్రభుత్వ రంగం 15 శాతానికి దిగజార్చిందన్నారు ఫలితంగాఅట్టడుగు వర్గాలు రాజ్యాంగబద్ధంగా కల్పించబడ్డ రిజర్వేషన్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు లేకపోవడంతో అట్టడుగు వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వాలనే ఒక సామాజిక న్యాయ డిమాండ్ కోసం అట్టడుగు వర్గాలు ఐక్యం కావలసిన ఆవశ్యకత ఉందన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై 300 రేట్లు దౌర్జన్యాలు పెరిగాయని బిజెపి పాలిత రాష్ట్రాలలో ప్రత్యేకించి దళితులను టార్గెట్ చేసుకొనిమూక దాడులు జరుగుతున్నాయని చెప్పారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించలేదన్నారు. 20 శాతం ఉన్న దళితులకు కేవలం ఐదు శాతం మాత్రమే బడ్జెట్లో నిధులుకేటాయించారని చెప్పారు. దేశవ్యాప్తంగా సుమారు6 లక్షల బ్యాక్ లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్న ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు రాజ్యాంగాన్ని రక్షించుకోవడం.ప్రభుత్వరంసంస్థలను,రిజర్వేషన్లనుకాపాడుకుంటూనే ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.ఆ వెలుగులో కార్మిక సంఘాలు తలపెట్టిన జాతీయస్థాయి సార్వత్రిక సమ్మెలో సామాజిక శక్తులుగా సమైక్యంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మిల్లర్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు బల్లెం పాపయ్య,ఎడెల్లి శ్రీనివాస్,జూకంటి సతీష్, సురేష్ , శ్రావణ్, జాటోత్ అరుణ,బానోతు బుజ్జి, బి లింగ,జె రమేష్,ఎల్ వెంకన్న, నరేష్, శ్రీను,బూలి,తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి, మే 9, ప్రజా జ్యోతిః**
రాయపర్తి మండలం పనీష్ తండా గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య బిక్షపతి కూతురు వివాహ వేడుకలో శుక్రవారం ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకలలో ఆయన పాల్గొని వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలు అభయ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు , భోగ భాగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు. ఈ సందర్భంగారాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు మండలంలోని తెట్టేకుంట తండ లొ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఇస్లావత్ విష్ణు, కుమారుడు కళ్యాణ్ ప్రవళికల వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే కొత్తూరు గ్రామానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు పాలేపు శ్రీనివాస్ కూతురు



వివాహం హనుమకొండ డి కన్వెన్షన్ హాల్లో జరుపగా ఇట్టి కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తో పాటు మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు బద్దం వేణు గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ భద్రు నాయక్, సోషల్ మీడియా నాయకులు అశ్రఫ్ పాషా, చందు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన బడిబాట కార్యక్రమం

**మరిపెడమే09(ప్రజాజ్యోతి)ః**
మరిపెడ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పరిచి బడిబాట కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. గౌరవ స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ ఆదేశానుసారం ఈ విద్యా సంవత్సరంలో గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థినీ విద్యార్థులను పాఠశాలలో నమోదు చేయుటకు గాను ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ విధంగా మే నెలలో ప్రతి శుక్రవారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని మరియు బడిబాట కార్యక్రమం కూడా కొనసాగుతుందని, జూన్ 6 నుండి ప్రతిరోజు బడిబాట కార్యక్రమం ఉంటుందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడమే బడిబాట ప్రధాన ఉద్దేశం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధనా




చారి,సురేష్,రాజకుమారి, తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ప్రారంభం



**వెంకటాపురం,మే 09 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం రాష్ట్ర విద్యాశాఖ,జిల్లా విద్యా శాఖ ఆదేశాల మేరకు శుక్రవారం వెంకటాపురం మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి జి.వి.వి సత్యనారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ను ప్రారంభించడం జరిగింది. ఈ క్యాంప్ నేటి నుండి ఈ నెల 26 వరకు(15 రోజులు)ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. 6 నుండి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులు అందరూ వినియోగించుకోవచ్చని అన్నారు. ఈ క్యాంపులో ఆటలు,పాటలు,డ్రాయింగ్,యోగా,కరాటే,డాన్స్,కంప్యూటర్,స్పోకెన్ ఇంగ్లీష్ మొదలైనవి నేర్పించబడతాయని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు. ఈ క్యాంపు ఇన్చార్జిగా సిహెచ్. శేష నరసింహారావు,పి. సూర్యనారాయణ,బి.శ్రీనివాస్ ఈ ముగ్గురు ఉపాధ్యాయులు వ్యవహరిస్తారని తెలిపారు.



# విద్యుఘాతంతో గేదె మృతి

**మరిపెడమే09(ప్రజాజ్యోతి)ః**విద్యుఘాతంతో గేదె మృతి చెందిన




సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మాకుల తండా శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం..మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మాకుల తండాకు చెందిన బానోత్ సూక్యా అనే రైతుకు చెందిన గేదె రోజు మాదిరిగానే

# స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**- ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్**



**పర్వతగిరి,మే 09 (ప్రజాజ్యోతి)ః**
ఃపర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కొల్లూరి నాగరాజు అనే రైతుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన నాటు కోళ్ల పెంపకం షెడ్ నిర్మాణానికి శుక్రవారం రోజు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూస్వయం ఉపాధితో ఆర్థికంగా స్థిరపడాలని అన్నారు. 1000 నాటు కోళ్ల షెడ్ నిర్మాణం త్వరగా పూర్తిచేసుకుని ఏరియా వారికి మోడల్ గా ఉండాలని ఆకాంక్షించారు. ఈసి, టెక్నీషియన్ అసిస్టెంట్లు షెడ్ నిర్మాణానికి పలు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుశీల్ కుమార్, ఈసీ కె.రాజు, టెక్నికల్ అసిస్టెంట్స్ గణేష్, స్రవంతి, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఆకారపు రాములు, బక్కి శ్రీనివాస్, నాగుల రాజు, కుంచాల రవి తదితరులు పాల్గొన్నారు. తన వ్యవసాయ పొలం వద్ద గడ్డి తినేందుకు వదిలేశాడు. రాత్రి సమయంలో వీచిన ఈదురు గాలులకు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. మేతకు వెళ్లిన గేదె గడ్డి మేస్తున్న క్రమంలో తెగిపడి ఉన్న విద్యుత్ తీగలకు ప్రమాదవశాత్తు తగిలింది. దీంతో విద్యుత్ షాక్ తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ. 70 వేలు ఉంటుందని బాధిత రైతు సూక్యా తెలిపారు. విద్యుత్ షాక్ తగిలి పంట పొలంలో గేదె మృతి చెందడం పట్ల బాధిత రైతు బానోత్ సూక్యా దంపతుల రోదనలు మిన్నంటాయి. గేదె మృతి చెందడంతో ఉపాధి కోల్పోయామని తమను ప్రభుత్వ ఆదుకోవాలని వేడుకున్నారు. పశు వైద్యాధికారి డాక్టర్ మనోహర్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామానిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని తోటి రైతులు, తండా నాయకులు,తండావాసులు ప్రభుత్వాన్ని కోరారు.

# వర్ధన్నపేట లో డ్రగ్ ఇన్స్పెక్టర్ఆకస్మిక తనిఖీలు

**వర్ధన్నపేట మే 9 (ప్రజా జ్యోతి ):**
వర్ధన్నపేట పట్టణకేంద్రంలోని అపోలో మెడికల్ షాప్ మరియు చంద్రశేఖర్ హాస్పటల్లోని మెడికల్ షాప్ కి షోకోజ్ నోటీస్ లు జారీ చేశారు. అనంతరం వర్ధన్నపేట ప్రభుత్వ హాస్పటల్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర డ్రగ్ ఇన్స్పెక్టర్ జె. కిరణ్ కుమార్. ప్రభుత్వ




హాస్పటల్లో ని బ్లడ్ బ్యాంక్ లో నిరుపయోగంగా ఉన్న స్టోరేజ్ ఫ్రిజర్ మరియు లైసెన్స్ రేనివల్ కాకుండా బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నడిపిస్తుండడంతో వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి షోకోజ్ నోటీస్ జారీ చేసినట్లు తెలిపారు. సంబంధిత పత్రాలు లేకుండా ఔషధ విక్రేతలు (మెడికల్ షాప్ యజమానులు) ఔషధాలు విక్రయస్తే డ్రగ్ %డ% కాస్మెటిక్స్ ఆక్ట్ 1940 రూల్స్ 1945 ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకొని షాప్ లను సీజ్ చేస్తామని తెలంగాణ డిసిఎ %డ% వరంగల్, హన్మకొండ ల డ్రగ్ ఇన్స్పెక్టర్ జె.కిరణ్ కుమార్ హెచ్చరించారు.

# సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గుండెపోటుతో మృతి

**- మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**





**పర్వతగిరి,మే 09 (ప్రజాజ్యోతి):** మండలం పరిధిలోని వడ్లకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కట్ట శ్రీనివాస్ ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం తరఫున కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి కులమును బీసీ జాబితా నుండి ఎస్సీలో చేర్చాలి

**చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు చాకలి శ్రీలక్ష్మి**

**పాలకుర్తి మే 09/ ప్రజా జ్యోతి/** చాకలి ఎస్సీ సాధన సమితి వార్షికోత్సవ మహాసభ సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో శుక్రవారం చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద చాకలి సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు చాకలి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో హైదరాబాదులోని సుంద రయ్య విజ్ఞాన కేంద్రంలో 28 న నిర్వహించే ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చాకలి కులమును బీసీ జాబితా నుంచి ఎస్సీ జాబితాలోకి మార్చేందుకు అందరం కలిసికట్టుగా పోరాడాలని, దేశంలో సుమారు 18 రాష్ట్రాల్లో. మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో బట్టలు ఉతికే కులం వాళ్లు ఎస్సీ లో ఉన్నారని,ఆ రాష్ట్రాల్లోని చాకలి వృత్తిపై ఆధారపడి జీవించే వారందరూ ప్రభుత్వ పథకాలను అనుభవిస్తు న్నారని తెలిపారు.ఆర్థికంగా వెనుకబడి న చాకలి కులమును ఎస్సీ జాబితాలో చేర్చాలని



అన్నారు. హైదరాబాదులో జరిగే ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ అక్కినపల్లి పున్నయ్య. ప్రొఫెసర్ కంచ ఐలయ్య హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి, చిట్యాల యాకయ్య, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోటలో నూతన స్విమ్మింగ్ ఫుల్ ప్రారంభం

**- వేసవిలో పిల్లలకు ఈత నేర్పించెందుకు స్విమ్మింగ్ ఫుల్ ఎంతో ఉపయోగం**

**- ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్**





**వరంగల్ సిటీ, మే 09 (ప్రజాజ్యోతి):** ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ దగ్గర నూతనంగా నిర్మించిన వారాహి స్విమ్మింగ్ ఫుల్ ను శుక్రవారం ఉదయం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ మరియు స్థానిక కార్పొరేటర్స్ బోగి సువర్ణ సురేష్, భైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో సెలవు సెలవులు కావడం వలన చిన్న పిల్లలకు ఈత నేర్పడానికి ఈ స్విమ్మింగ్ ఫుల్ ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. పిల్లలకు చిన్నతనంలో ఈత నేర్పడం వలన ప్రమాద సమయంలో ఎంతో ఉపయోగం అని ఈ ప్రాంత ప్రజలందరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్విమ్మింగ్ ఫుల్ యాజమాన్యం చింతపట్ల అమర్ నాద్, తడం భరత్ లతో పాటు మార్కెట్ చైర్మన్ బండి జనార్దన్, మాజీ కార్పొరేటర్ కత్తేరశాల వేణుగోపాల్, నాయకులు కొత్తపెల్లి శ్రీనివాస్, రాజేష్, సంగరాబోయిన చందర్, బొల్లం కార్తీక్ లతో పాటు ప్రజలు, స్థానికులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీరమరణం చెందిన మిలిటరీ జవాన్ మురళి నాయక్ ఆత్మకుశాంతి కలగాలి




**గణపురం ప్రజాజ్యోతి మే 09:** భారత్‌బిపాకిస్తాన్ యుద్ధ నేపథ్యంలో జమ్మూ కాశ్మీర్లో వీరమరణం పొందిన భారత జాతి ముద్దుబిడ్డ మురళి నాయక్ ఆత్మ శాంతి కలగాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానని భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్ కోరారు.

శుక్రవారం గణపురం మండలకేంద్రం లో ఆయన మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వం సింధూర్ యుద్ధ నేపథ్యంలో జమ్మూ కాశ్మీర్లో జరిగిన యుద్ధంలోమరణించిన భారతజాతి గిరిజన ముద్దుబిడ్డ మురళి నాయక్ ఆత్మకు శాంతి కలగాలనివ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ సిరికొండ




**టేకుమట్ల మే 09 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని దుబ్యాల గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడు గట్టు రమాదేవి రవీందర్ ల కుమార్తె లేఖన వెడ్స్ లక్ష్మినారాయణ గౌడ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి చిరుకానుక అందించిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య, కార్మికశాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణగౌడ్,మాజీ సర్పంచులు బిల్లకంటి ఉమేందర్ రావు, కొలిపాక రాజయ్య,చిట్యాల సారయ్య,పింగళి నారాయణ రెడ్డి,యువజన నాయకులు తోట సాగర్,జక్కుల కిరణ్,రేణుకుంట్ల రాజుకుమార్,పాల శంకర్,రుద్రవీణ కుమార్,నేరెళ్ల సునీల్, శంకర్,మొండయ్య చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల క్షేత్రస్థాయి పరిశీలనలో వేగం పెంచండి

**- బల్దియా కమీషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**- రేషన్ కార్డ్ ల సర్వే, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల పురోగతిపై సమీక్ష**



**వరంగల్ సిటీ, మే 09 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పథకాల క్షేత్ర స్థాయి పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమీషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిప్యూటీ కమిషనర్ లతో రేషన్ కార్డ్ విచారణల, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల పురోగతిపై సమీక్ష నిర్వహించి సమర్థవంతం నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో భాగంగా క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేసి ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను కలెక్టర్ల లాగిన్ లోకి పంపించాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డుల సర్వే మొదలు పెట్టాలని రాజీవ్ యువ వికాసం కు వచ్చిన దరఖాస్తులను స్క్రీనింగ్ చేసి, సిబిల్ స్కోర్ కోసం బ్యాంకులకు పంపించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రవీందర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవులలో పిల్లలకు ఉచిత యోగ శిక్షణ

**బూడిమే కుమార్ గురూజీ**



**గణపురం ప్రజాజ్యోతి మే, 09:** గణపురం మండల కేంద్రం లో ఫ్రోబెల్ మోడల్ స్కూల్స్ లో 8 సంవత్సరాలనుండి 15 సంవత్సరాల పిల్లలకు ఉచిత యోగ శిక్షణ ఇస్తూన్న బూడిమే కుమార్ గురూజీ. వారు మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యగా, మానసికంగా, చురుకుగా ఉండాలంటే తప్పకుండ యోగ శిక్షణ అవసరం అన్నారు అలాగే మనపూర్వికులు అందించి యోగ భవితరాలకు తెలియజేయడానికి యోగ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

# సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి అరెస్టు అప్రజాస్వామికం

**- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జేయు) వరంగల్ జిల్లా కమిటీ**



**వరంగల్ సిటీ, మే 09(ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రత్తిపాడు నియోజకవర్గం సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డిని పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జేయు) వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఫోర్ట్ రోడ్డులో టిఎస్ జేయు బాధ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి అరెస్టును టిఎస్ జేయు యూనియన్ పక్షాన ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ వ్యతిరేక వార్తలు రాసినందుకు సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లి భయానక వాతావరణాన్ని సృష్టించి అరెస్టు చేశారన్నారు. పోలీసుల తీరుకు ఆయన కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారన్నారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఆయన్ని పోలీసులు అరెస్టు చేయడం దారుణమన్నారు. పత్రికా స్వేచ్ఛను హరిస్తూ ఈ తరహాలో అరెస్టులు చేయడం సరికాదన్నారు. తక్షణమే ధనుంజయరెడ్డిని వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ నాయకులు ఆవునూరి కుమారస్వామి, కందికొండ గంగరాజు, ఈడ శ్రీనాథ్, లింగబత్తిని కృష్ణ, బత్తుల సత్యం, నాగపూరి అవినాష్, కౌడగని మోహన్ రావు, నీరుటి శ్రీహరి, అశోక్, భాగ్యరాజు, సురేష్, కమల్, యూనియన్ రాష్ట్ర నాయకులు తోకల అనిల్, రావుల నరేష్, నాగపురి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన డా. వన్నాల



**వరంగల్ సిటీ, మే 09(ప్రజాజ్యోతి):** బాపట్ల పార్లమెంట్ సభ్యులు – ప్యానెల్ స్పీకర్ కృష్ణ ప్రసాద్ వ్యక్తిగత కార్యదర్శి శశి బంధువులు రంజిత్ కుమార్ వివాహము సిరి తో శుక్రవారం నగరంలోని పెద్దమ్మ గడ్డలోని ఎస్. కె. క్రౌన్ కాన్వెన్షన్ జరిగింది. ఇట్టి వివాహ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వన్నాల వెంట రత్నం సతీష్ షా, శశి, సాయి తదితరులు పాల్గొన్నారు.ఇల్లంద గ్రామంలో.. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన ఏరుకొండ వేణుగోపాల్ రావు కుమారుడు సాత్విక్ వివాహ రిసెప్షన్ కి శుక్రవారం వన్నాల హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ , పిఎసిఎస్ చైర్మన్ కొడగాని కన్నయ్య, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు తక్కల్ల వెల్లి శ్రీదేవి,బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, జిల్లా నాయకులు నాంపల్లి యాకయ్య , పెంచాలా హేమలత, తాళ్లపెల్లి రమేష్, మొెదం రఘు మాధవ్, జోగులా సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ పై ఇండియా విజయం సాధించాలని శ్రీ సోమేశ్వర ఆలయంలో పూజలు



**పాలకుర్తి మే 09/ ప్రజా జ్యోతి /** ఇండియా,పాకిస్తాన్ మధ్య జరిగే యుద్ధంలో ఇండియా విజయం సాధించాలని శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో స్వామి వారికి పంచామృత, సుగంధ ద్రవ్యాల తో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, సీఐ మహేందర్ రెడ్డి, అర్చకులు, సిబ్బంది అర్చనలు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు,అభిషేకాలు, నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియా ప్రజ లందరూ యుద్ధానికి సంఘీ భావంగా త్రివిధ దళాలలా సైనికుల%శీ%త ఆరోగ్యంగాతో భారతవని సుభిక్షంగా ఉండాలని అన్నారు. దేశంలో ప్రజలంతా ఐక్యమత్యంతో సాంగీభావము తెలంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, దేవగిరి అనిల్ కుమార్, కొత్త గజం నాగరాజు, రమేష్ ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన టిఎస్ఆర్టిసి




**భీమదేవరపల్లి మే 9 ప్రజాజ్యోతి...** ప్రయాణికుల సౌకర్యార్థం ముల్కనూర్ బస్టాండ్ ప్రాంగణంలో చలివేంద్రాన్ని హనుమకొండ ఆర్టిసి డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హనంకొండ టి ఎస్ ఆర్ టి సి (డి ఎం) డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ మాట్లాడుతూ.. తాము ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రయాణికులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎండాకాలంలో తగిన మోతాదులో ఎప్పటికప్పుడు నీరు తాగాలని సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నీరు అధికంగా తాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్ గౌస్ మొహీనుద్దీన్ ముల్కనూర్ బస్ స్టేషన్ మేనేజర్ సి.ఆర్ మల్లు, బానోతు రాజలింగం నాయక్, డ్రైవర్ ఏ.ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణపురం, చెల్పూర్, కొండాపూర్ గ్రామాలలో విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి మే 09:** రెండవ శనివారం రోజున మే 10 న 33/11కేవీ గణపూరం , చెల్పూర్ కొండపూర్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమత్తులు జరుగుతున్నాయి, కావున అట్టి సబ్ స్టేషన్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున వినియోగదారులు సహకరించగలరని గణపురం విద్యుత్ ఏఈ కోరారు.

# నూతన జంటను ఆశీర్వదించిన భూపాలపల్లి ఎమ్మెల్యే

**–గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి మే 09:** గణపురం మండల కేంద్రంలో పోశాల రవి గౌడ్ గారి కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు %బ% వారి వెంట గణపురం మండలకాంగ్రెస్ అధ్యక్షులు రేపాక రాజేందర్,చోటిమియా,కృష్ణ, పోశాల మహేష్ రాకేష్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# పాలకుర్తిలో హనుమాన్ భక్తుల శోభాయాత్ర



**పాలకుర్తి మే 90/ ప్రజా జ్యోతి/** మండల కేంద్రంలో పాటిమీది హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులు శుక్రవారం గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా మీదుగా వాటి మీద హనుమాన్ దేవాలయా నికి హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. హనుమాన్ శోభాయాత్రలో భక్తుల భజనలతో నృత్యాలతో శోభయాత్ర నిర్వహించారు. అనంతరం పంచామృతా భిషేకము, సింధూర లేపనంతో స్వామివారికి పూజాలు నిర్వహించి అన్న ప్రసాదం చేశారు. కార్యక్రమంలో హనుమాన్ స్వాములు సంగ కృష్ణమూర్తి ఆకుల నాగరాజు, కోల నారాయణ, దాసరి మధు, చిలువేరు మల్లయ్య, లాకావత్ నరహరి, వీరమనేని వెంకటేశ్వర్ రావు, మాదంశెట్టి భాస్కర్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ




**గణపురం ప్రజాజ్యోతి మే 09:**కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన మాదుగుల భాగ్యలక్ష్మి తిరుపతి రెడ్డి దంపతులు శుక్రవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి తిరుపతి రెడ్డి దంపతులు స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

-త్వరలో అక్రెడిటేషన్లు,ప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు


-బృందానికి మంత్రి పొంగులేటి హామీ.





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 09, ప్రజా జ్యోతి:** జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే. విరాహత్ అలీ, కే. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్ రెడ్డితో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో సమావేశమై జర్నలిస్టుల వివిధ సమస్యలపై చర్చించింది. ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమాన్ని పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో హర్షించారని, అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇంకా ఏ ఒక్క సమస్యకు పరిష్కారం దక్కకపోవడంతో జర్నలిస్టుల్లో నిరాశ చోటుచేసుకుందని విరాహత్, రాంనారాయణలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ల నియమావళి రూపకల్పనా కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ నివేదిక సమర్పించి నెల రోజులు గడుస్తున్నా ఇంకా జీవో జారీ కాలేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్లను ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొత్త అక్రెడిటేషన్లు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు వ్యతిరేకంగా ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేవలం అర్బన్ ప్రాంతాల్లో సొసైటీల వరకే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కాదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించేందుకు గాను వారికి రక్షణ కల్పించేందుకు, సామాజిక సేవలో నిమగ్నమైన జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవో లు జారీ చేసి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, గత పదేళ్లుగా వాటిని నిర్వీర్యం చేసారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ, వేజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యతరగతి పత్రికల బిల్లులు పెండింగులో ఉండడం, అప్ గ్రేడేషన్ ప్రక్రియ జరగక పోవడంతో వాటి నిర్వాహకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు గ్రామ శివారులో ఎల్.బి.నగర్ జర్నలిస్టులకు ఏడాదిన్నర క్రితం ఇంటి స్థలాలు కేటాయించగా వారు ఇండ్లను సైతం నిర్మించుకున్నారని, అయితే ఆ స్థలాలను ఖాళీ చేయాలని గత కొన్ని రోజుల నుండి రెవెన్యూ అధికారులు లబ్దిదారులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని, వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు మంత్రిని కోరారు. టీయూడబ్ల్యూజే విన్నవించిన ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు కే. శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర నాయకులు మాతంగి దాస్, హెచ్.యూ.జె అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ మత్స్యగిరి స్వామి బ్రహ్మోత్సవాలు,



**శాయంపేట మే 9 ప్రజా జ్యోతి :** శ్రీ మత్స్యగిరి స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుండి ప్రారంభం కానుందని దేవాలయ చైర్మన్ సామల భిక్షపతి తెలిపారు. కాకతీయుల కళావైభవానికి ప్రతీక ఈ దేవాలయం రాష్ట్రంలోనే రెండో పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి శాయంపేట మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి కలియుగంలో కోరిన కోర్కెలు తీర్చే దైవముగా ప్రసిద్ధిగాంచిన కాకతీయ రాజుల కళా వైభవానికి ప్రత్యేకగా నిలిచిన మత్స్యగిరి స్వామి ఆలయం ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమి పంచమ రాత్రి ఆగమ శాస్త్రం ప్రకారం శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది అని తెలిపారు.శనివారం నుండి బుధవారం వరకు నిర్వహించుటకు చలువ పందిళ్లు వేసి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయ చరిత్ర శాయంపేట గ్రామ పొలిమేరలోని మచ్చర్లయ్య గుట్టపై శ్రీ మత్స్యగిరి స్వామి ఆరు శతాబ్దాల క్రితం సుమారు 569 సంవత్సరాల క్రితం కొలువుదీరినట్లు పూర్వీకులు పేర్కొంటున్నారు.మహావిష్ణువు దుష్టశిక్షణకై దశావతారాలలో భాగంగా మొదట మత్స్యవతారంగా వెలసినట్లు చెబుతున్నారు మచ్చర్లయగుట్ట వద్ద గ్రామ్య భాషలో శాలివాహన శకంలో వేయించిన శిలాశాసనం ద్వారా ఆనాటి దేవాలయ చరిత్ర తెలియజేస్తుంది గుట్ట లోపల బండరాయిపై సహజ సిద్ధంగా మచ్చా అవతారంలో స్వామివారు దర్శనమిస్తారు. ఈ గుట్ట లోపటికి వెళ్లేందుకు ఒకే ఒక చిన్న మార్గం ఉంటుంది ఇక్కడ 14 దేవాలయాలు 24 మంది అర్చకులు ఉండేవారని ఈ శిలా శాసనం ద్వారా తెలుస్తుంది అప్పుడు నిర్మించిన దేవుని చెరువు నేటికీ అదే దేవుని చెరువు పేరుతో పిలవబడుతుంది. కాకతీయ సామంత రాజు కొత్త గట్టు సీమ పాలకుడు రేచర్ల దర్శనాయుడు తన తల్లిదండ్రులు సింగమాంబ సింగమ నాయుడు దేవాలయం నిర్మించినట్లు తెలుస్తుంది. కాలక్రమంలో మచ్చర్లయ గుట్ట వద్ద నుంచి గ్రామం దూరంగా వెళ్లిపోయింది గ్రామం మధ్యలో రాతితో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయాన్ని నిర్మించారు. దేవాలయ గోపురం పైన మహావిష్ణువు దశావతారాలు భక్తులకు దర్శనమిస్తాయి. కళ్యాణోత్సవ కార్యక్రమం శనివారం ఉదయం తోలక్కం ప్రారంభం పుట్ట బంగారు సేవ మధ్యాహ్నం ధ్వజారోహణం గరుడ ముద్దా (సంతానం లేని దంపతులు గరుడ ముద్ద ప్రసాదం స్వీకరించగలరు సాయంత్రం ఎదురుకోళ్లు తేదీ 11 బుధవారం ఉదయం 11 గంటలకు కళ్యాణోత్సవం మధ్యాహ్నం 1 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం సోమవారం ఉదయం పూర్ణాహుతి సాయంత్రం 6 గంటలకు గజవాహన సేవ గుట్టమీదికి పోవడం తేదీ 13 మంగళవారం సాయంత్రం రథోత్సవం అలుకతీరుట బుధవారం ఉదయం చక్ర వరీ సాయంత్రం నాకబలి నాగవల్లి పండిత సన్మానం తో ఉత్సవాలు ముగిస్తాయని దేవాలయ చైర్మన్ తెలిపారు.

# ఘనంగా రఘుపతి రెడ్డి జన్మదిన వేడుకలు,



**శాయంపేట మే 9 ప్రజా జ్యోతి:** మండలంలో ని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మంచి పదవులు పొందాలని కోరారు.

# శుభకార్యానికి హాజరైన మాజీ జడ్పీ చైర్మన్,



**శాయంపేట మే 9 ప్రజా జ్యోతి:** మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ గుండెకారి రజిత శ్రీనివాసరావు కుమారుడు గుండెకారి అఖిల్ అఖిల కు శ్రీమంతం జరిపించగా ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి హాజరై నూతన వస్త్రాలు, పండ్లు ఫలాలు సమర్పించి దంపతులను ఆశీర్వదించారు. తన వెంట మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు మారపెల్లి మోహన్, కొప్పుల గ్రామశాఖ అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపెల్లి నందం, యూత్ నాయకులు కొమరాజు ప్రశాంత్, నాగులగాని లక్ష్మణ్ రావు, వజీరు శంకర్ రావు తదితరులు ఉన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్యే



**హసన్ పర్తి, మే-09(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాల్ పూర్ కి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ జక్కుల రాజాబాబు సతీమణి జక్కుల శ్వేత ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 09, ప్రజా జ్యోతిః**
హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధి గుండా వెళ్తున్న 163జి గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో జాతీయ రహదారి 163జి, కాలా ప్రాజెక్ట్ పనుల పురోగతి పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సీజిఎం ఆర్వో శివశంకర్, వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యా రాణి లతో కలిసి జాతీయ రహదారులు, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖల అధికారులతో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ కార్యదర్శి హరిచందన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.తెలంగాణ లో మంచిర్యాల నుండి భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లాల మీదుగా ఖమ్మం నుండి విజయవాడ వరకూ (నాగపూర్ -విజయవాడ) నిర్మించే 163జి గ్రీన్ ఫీల్డ్ ఎకానమిక్ కారిడార్ లో భాగంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో ఇప్పటి వరకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియ, రైతులకు పరిహారం చెల్లింపులు, తదితర అంశాలపై జాతీయ రహదారుల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల శాఖ వరంగల్, ఖమ్మం ప్రాజెక్టు డైరెక్టర్లు దుర్గాప్రసాద్, దివ్య, ఆర్ అండ్ బీ ఎస్ ఈ నాగేంద్ర రావు, ఈఈ సురేష్ బాబు, ఆర్డీవోలు ఎన్. రవి, ఉమారాణి, సత్యపాల్ రెడ్డి రాథోడ్ రమేష్, నారాయణ, తహసీల్దార్లు, జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**-కామ్రేడ్ చిలుక శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు ఐ ఎఫ్ టి యు**



**ఎన్ టి పి సి ,(ప్రజాజ్యోతి, మే 9 :**
ఎన్టిపిసి టౌన్షిప్ కంజరవెన్సీ విభాగాలలోనీ నాలుగు జోన్స్ లలో పనిచేస్తున్న దాదాపు 100 మంది మహిళలు మరియు పురుష కార్మికులు గత 35 సంవత్సరాల నుండి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కానీ ఈ యొక్క జోన్లలో కొత్త టెండర్ లలో మందిని తగ్గింపు చేసి చూపిస్తున్నారు దీని వలన మిగతా కార్మికుల పరిస్థితి అయోమయ పరిస్థితిలో ఉన్నారు. కొత్త టెండర్లు ఇవ్వడంఇట్లా ప్రతి జోన్లలో చాలామంది కార్మికులను తగ్గించి టెండర్లు పిలవడం జరిగినది దీనివలన గత 35 సంవత్సరాల నుండి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నటువంటి కార్మికులనుండి కొంతమంది కార్మికులు ఎన్టిపిసి యాజమాన్యం ఆదేశాల మేరకు 60 సంవత్సరాలు పైబడినటువంటి వాళ్ళను డిపెండెంట్ ఉద్యోగం పెట్టుకోమని ఆదేశించడంతో చాలామంది సీనియర్ కార్మికులు డిపెండెంట్ లు పెట్టుకొని వారు పని మానేసినారు ఇలాంటి కార్మికుల కొందరిని ఈ యొక్క కొత్త టెండర్లలో పొందపరచలేదు దీనివలన చాలామంది కార్మికులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉంది కావున ఈ యొక్క టెండర్ల లొ పాత టెండర్లలో ఉన్నటువంటి కార్మికుల అందరిని యధావిధిగా పనిలో కొనసాగించాలని లేని యెడల ముందు జరుగబోయే పరిణామాలకు ఎన్టీపీసీ యాజమాన్యం బాధ్యత వహించాలని తెలియజేస్తున్నాము. అలాగే 2022లొ ఎన్టీపీసీ యాజమాన్యం తో జరిగినటువంటి అగ్రిమెంట్ ప్రకారం 1020 రూపాయలు గత 16 నెలల నుండి ఈ యొక్క కార్మికులకు ఇవ్వడం లేదు యొక్క కార్మికులకు 16, నెలల ఏరియార్స్ వెంటనే చెల్లించాలని కోరుచున్నాము. అలాగే ఈ యొక్క నాలుగు జోన్స్ ఒకటిగానే క్లబ్ చేసి టెండర్ పిలవడం జరిగినది ఈ ఒక్క టెండరు ఏ రాజేశం అండ్ కంపెనీ కి టెండర్ రావడం జరిగినది. కావున వెంటనే పై సమస్యలను పురస్కరించుకుని ఎన్టీపీసీ టౌన్ షిప్ టి ఏ డి అధికారులను కలిసి పై విషయాలు చర్చించడం జరుగింది పలుమార్లు ఎన్టీపీసీ యాజమాన్యం తో పాటు సంబంధిత కాంట్రాక్టర్ కూడా మాకు సంబంధం లేదు మీరు ఏమైనా చేసుకోండి అని దాటవేశారు ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి బి బుచ్చన్న, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు పుట్టపాక స్వామి, డి రవి, ఆర్ క్రిష్ణ, మొండయ్య, ఓదెలు, డి నర్సయ్య, డి రమేష్, పి శంకర్, చిరంజీవి, రాయమల్లమ్మ,సూరమ్మ, ఓదమ్మ, హైమావతి, పద్మ, స్వరూప, సంధ్య, కన్నమ్మ, సరోజన, లక్ష్మి, లతో పాటు 70, మంది కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీ యోగ,ఉగ్ర నరసింహ స్వాములకి వైభవంగా చందనోత్సవం

**-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**ధర్మపురి, మే09, ప్రజాజ్యోతిః**
జగిత్యాల జిల్లా లోని ధర్మపురి పుణ్యక్షేత్రం నందు జరుగుచున్న శ్రీ నరసింహ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వ రోజు గురువారం రోజు న ఉదయం 5 గంటల నుండి వేద పండితులు, పురోహితులు,ఆలయ అర్చకులచే శ్రీ స్వామివారికి పురుష సూక్త, శ్రీ సూక్త ,కల్పోక్త న్యాసకపూర్వక షోడశ ఉపచార పూజ, సహస్రనామార్చన, పంచోపనిషత్తులతో,మాన్యసూక్తంతో, రుద్రాభిషేకం పూజలు పంచోపనిషత్తులతో శ్రీ స్వామివారికి విశేష పూజలు, చందనోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా శ్రీ యోగ,ఉగ్ర నరసింహ స్వాముల వారికి చందనంతో అలంకరించారు. అనంతరం భజన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాలలో కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,ధర్మకర్తలు ధర్మపురి బ్రాహ్మణోత్తములు,వేద పండితులు,ధర్మపురి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాధికారులు వస్తున్నారు

**ప్రతీ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి, సర్వేయర్**

**భూవివాదాల పరిష్కారమే లక్ష్యంగా 'భూభారతి'**

**జూన్ 2నుంచి కొత్తచట్టం అమలు**

**ప్రతీ గ్రామంలో సదస్సులు నిర్వహించి సమస్యల పరిష్కారం**

**సాదాబైనామాలు పరిష్కరించే దిశగా..**

**సమగ్ర భూసర్వే చేయాలనే డిమాండ్లు**

**నల్లగొండ :** భూభారతి చట్టం జూన్ 2 నుంచి అమలులోనికి రానుండగా, అదే రోజు నుంచే భూ సంస్కరణల అమలుకు రెవెన్యూశాఖ రంగం సిద్ధం చేసింది. ప్రధానంగా ప్రతి రెవెన్యూగ్రామానికి ఒక గ్రామపాలనాధికారితో పాటు, మరో లైసెన్స్డ్ సర్వేయర్ను నియమించనుంది. సుమారు పదేళ్లుగా భూ పట్టా ల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభు త్వం పరిష్కరించనుంది. అంతేకాక సాదాబైనామా లు, ఇతర భూవివాదాలను పరిష్కరించనుంది.

భూ వివాదాల పరిష్కారానికి ప్రతీ రెవెన్యూ గ్రా మాన్ని తహసీల్దార్ నేతృత్వంలోని బృందం సందర్శించనుందని, దీనిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాల ని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ నెల 8న నల్లగొండ జిల్లా పర్యటనలో స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న సుమారు 9,26,000 సాదాబైనామాల దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని,అర్హులైనవారికి పట్టాలు సైతం ఇస్తామని మం త్రి ప్రకటించడంతో సాదాబైనామాల దరఖాస్తుదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. భూమిమోఖాపై ఉన్న ప్రతీ రైతుకు,న్యాయబద్ధంగా ఉంటే పట్టా ఇస్తామని తేల్చిచెబుతుండటంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

**పాలనాధికారి, లైసెన్స్డ్ సర్వేయర్**

గత ప్రభుత్వం ధరణిని అమలులోకి తేవడంతోపాటు, వీఆర్వో వ్యవస్థను పూర్తిగా తొలగించింది. దీంతో గ్రామాల్లో రెవెన్యూ పాల నా వ్యవస్థ లేకుండా పోయింది. కాంగ్రెస్ ప్రభు త్వం ధరణి చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టింది. గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునఃప్రవేశపెట్టాల ని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక విలేజ్ లెవల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (పూర్వపు వీఆర్వో స్థాయి), మరో లైసెన్స్డ్ సర్వేయర్ను నియమించాలని నిర్ణయించింది. వీఎల్వోల కోసం పూర్వపు వీఆర్వోలు, అర్హత కలిగిన వీఆర్ఏలను దరఖాస్తు చేసుకోవాలని సూచించి, వారికి అవకాశం కల్పించగా, లైసెన్స్డ్ సర్వేయర్లుగా ప్రైవేట్ సర్వేయర్లకు, సర్వే శిక్షణ పొందిన యువతకు అవకాశం కల్పిస్తోంది. వీరందరికీ శిక్షణ ఇచ్చి బాధ్యతలు అప్పగించనుంది. సర్వేయర్ల కొరతతో ఉమ్మడి జిల్లాలో పెద్ద సంఖ్యలో భూముల వివాదాలు నెలకొన్నాయి. ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక సర్వేయర్ను నియమిస్తే సర్వేల సమస్యలు పరిష్కారమవుతుందనే నమ్మకంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వీఎల్ఏలు, సర్వేయర్లు జూన్ 2నుంచి విధుల్లోకి రానున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 1,372 రెవెన్యూ గ్రామాల్లో ప్రతీ గ్రామానికి ఒక వీఎల్వో, మరో సర్వేయర్ నియామకం కానున్నారు. గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తున్న సందర్భంలో ప్రభుత్వం పాత అనుభవాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని సమగ్ర భూసర్వే నిర్వహించాలనే సూచనలు వస్తున్నా యి. భూసర్వేతో పాటు కొత్త నక్షాలు, కొత్త రెవెన్యూ రికార్డులు రాయాలనే అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రైవేట్ సర్వేయర్లు కాకుండా తిరుమలగిరి (సాగర్) తరహా ప్రభుత్వ సర్వేయర్లతో సమగ్రంగా భూముల సర్వే నిర్వహించి భూధార్ నెంబర్ లేక సర్వేనెంబర్లు కేటాయించాలని కోరుతున్నారు. అదేవిధంగా కొత్త గ్రామ నక్షాలు, కొత్త రెవెన్యూ గ్రా మాలను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. ప్రభుత్వ భూములకు కంచెలు వేయాలని, ప్రభుత్వ ఆస్తులైన దేవాదాయ, వక్ఫ్, రిజర్వ్ఫారెస్ట్ భూములకు, చెరువులు, కుంటలు, గ్రామకంఠం భూములు, శ్మశానవాటికలకు హద్దులు నిర్ణయించాలని కోరుతున్నారు. ప్రతీ పంచాయతీని ఒకరెవెన్యూ గ్రామంగా గుర్తించి రికార్డులు, నక్షాలు రూపొందించాలనే అభిప్రాయాలు వస్తున్నాయి. భూభారతి చట్టం అధికారికంగా జూన్ 2వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంతో, అదే రోజు నుంచి ప్రతీ రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పిం చింది. తహసీల్దార్ నేతృత్వంలోని రెవెన్యూ బృం దాలు ప్రతీ రెవెన్యూ గ్రామంలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు తీసుకొని పరిష్కరిస్తారు. భూభారతితో దాదాపు 80శాతం సమస్యలు తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కారమవుతుండగా, మరో 10శాతం ఆర్డీవో, ఇంకో 10శాతం కలెక్టర్ స్థాయిలో పరిష్కారమయ్యే అవకాశముందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈనేపథ్యంలో భూ సమస్యలున్నవారంతా గ్రామాల్లో జరిగే సదస్సుల్లో సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని కోరుతున్నారు.